భక్తులకు ఉత్తరద్వార దర్శనం

- ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు
- పోటెత్తిన భక్తులు
- భక్తుల కోసం క్యూలైన్లు
- తీర్థప్రసాదాలు అందజేత
- పోలీసుల బందోబస్తు


జడ్చర్లలో పూలతో అలంకరించిన వేంకటేశ్వరస్వామి విగ్రహం

సాక్షి నెట్‌వర్క్‌: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్‌నగర్‌ జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు. ఏకాదశిని పురస్కరించుకొని భక్తుల దర్శనార్థం దేవాలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున 3గంటలకు అభిషేకం, పూజలు చేసి స్వామి దర్శనం కల్పించారు. భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు రానున్న నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

అడ్డాకుల: మండలంలోని రాచాల గ్రామంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం దేవుని గుట్ట చుట్టు భక్తులు గిరిప్రదక్షిణ చేశారు. గుట్టపై ఉన్న చిన్న కురుమూర్తి స్వామి ఆలయం చుట్టు భక్తులు ప్రదక్షిణ చేసి ప్రత్యేక పూజలు చేశారు.

- మహబూబ్‌నగర్‌ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ ప్రత్యేక పూజలు నిర్వహించారు.


మహబూబ్‌నగర్‌లో శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌ ఆనంద్‌కుమార్‌ గౌడ్‌ తదితరులు


స్వామిని దర్శించుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్‌


దేవరకద్రలో వాసవీమాత పల్లకీసేవలో భక్తులు


అడ్డాకుల మండలం రాచాలలో దేవునిగుట్ట చుట్టూ భక్తుల ప్రదక్షిణ


జేపీఎన్‌సీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు


అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి తండా పాఠశాలలో..

సంప్రదాయ పండుగలు మరవొద్దు

- పీయూ వీసీ జీఎన్‌ శ్రీనివాస్‌


జేపీఎన్‌సీఈ ఆవరణలో రంగవల్లులను పరిశీలిస్తున్న పీయూ వీసీ శ్రీనివాస్‌ తదితరులు

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: ప్రస్తుత యాంత్రిక జీవితంలో సంప్రదాయ పండుగలను మరవకుండా జరుపుకోవాలని పీయూ వైస్‌ చాన్స్‌లర్‌ జీ.ఎన్‌.శ్రీనివాస్‌ సూచించారు. శుక్రవారం ధర్మాపూర్‌లోని జేపీఎన్‌సీఈ ఆవరణలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలతో పాటు విద్యార్థినులు ఆకట్టుకునే రకరాకల రంగవల్లులు వేశారు. కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పండుగకు సంబంధించిన కొన్ని స్టాళ్లు ఏర్పాటుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటవిడుపుగా ఈ సంబురాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కళాశాల చైర్మన్‌ కేఎస్‌ రవికుమార్‌, ప్రిన్సిపాల్‌ డా.పి.కృష్ణమూర్తి, డైరెక్టర్‌ డా.సుజీవన్‌కుమార్‌, పాలిటెక్నిక్‌ ప్రిన్సిపాల్‌ డా.వి.ఈ.చంద్రశేఖర్‌, పరీక్షల నిర్వహణ అధికారి కోటల సందీప్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య, టెక్నో పాఠశాలల్లో..

జెడ్పీసెంటర్‌(మహబూబ్‌నగర్‌): జిల్లా కేంద్రంలోని బీఎస్‌ఎన్‌ఎల్‌ భవనంలోని శ్రీ చైతన్య పాఠశాల, తెలంగాణ చౌరస్తాలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. శుక్రవారం పాఠశాల బ్రాంచ్‌ 2లో సంక్రాంతి సంప్రదాయాల్లో ముఖ్యమైన బొమ్మల కొలువు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు భోగిపండ్లతో అభిషేకం చేశారు. అనంతరం బోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీలు నిర్వంచారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం భాస్కర్‌రెడ్డి, కోఆర్డినేటర్‌ రఘుబాబు, ప్రిన్సిపాల్‌ శ్రీధర్‌, డీన్‌ మహేష్‌, ఇంచార్జీలు, టెక్నో పాఠశాల డైరెక్టర్‌ శ్రీవిద్య ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.


దేవరకద్ర మండలం దొకూర్‌ సమీపంలోని తపోవన్‌ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీ

మౌంట్‌బాసిల్‌లో సంబరాలు

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: స్థానిక మౌంట్‌బాసిల్‌లో స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా ముగ్గులను, వివిధ కళాకృతులను తీర్చిదిద్దారు. భోగి మంటలు వేసి హరిదాసు కీర్తనలతో సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. టీచర్లు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్‌ చంద్రకళ వెంకటయ్య, డైరెక్టర్లు ప్రవీణ్‌ శిరీష, పూజిత మోహన్‌రెడ్డి, సాయి సుశాంత్‌ కృష్ణ, ప్రిన్సిపల్‌ సోమశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.




శ్రీ చైతన్య పాఠశాలలో పాలు పొంగిస్తున్న ప్రిన్సిపాల్‌, సిబ్బంది


సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకుంటున్న విద్యార్థులు

క్లుప్తంగా

'పదవీ విరమణ చేసే వారి వివరాలు విడుదల చేయాలి'

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: ఏటా జనవరి నుంచి డిసెంబర్‌ వరకు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయుల వివరాలు త్వరితగతిన విడుదల చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌బాబు, ప్రధాన కార్యదర్శి రమాకాంత్‌ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఈఓ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. అనంతరం సంఘం కొత్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్‌, డీఎస్‌ఓ శ్రీనివాస్‌, సీఎంఓ బాలుయాదవ్‌, నాయకులు నాగిరెడ్డి, భూపతిసింగ్‌, శ్రీధర్‌, జైపాల్‌రెడ్డి, కెంచె రాఘవేందర్‌, ఆనంద్‌రెడ్డి, నాగరాజు, భీంరెడ్డి, ఖదీర్‌పాషా, కిరణ్‌, సురేష్‌ పాల్గొన్నారు.

నేడు పట్టాభిషేక ఉత్సవం

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: హైందవ శక్తిసేవా సంస్థ పాలమూరు ఆధ్వర్యంలో నేడు (శనివారం) క్లాక్‌టవర్‌ చౌరస్తా పాతగంజిలో అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ పట్టాభిషేకోత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.35 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

దేవరకద్ర: మండలంలోని చిన్నరాజమూర్‌ గ్రామంలో జీకేఆర్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవస్థానం మైదానంలో నేటి(శనివారం) నుంచి మండలస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆఫౌండేషన్‌ చైర్మన్‌ కోన రాజశేఖర్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ పోటీలకు ఒక గ్రామం నుంచి ఒక జట్టుగా అదే గ్రామానికి చెందిన సభ్యులు పాల్గొనాలని కోరారు.

లైసెన్స్‌ లేకుండా రోడ్లపైకి రావొద్దు

పాలమూరు: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్‌ గ్రామర్‌ పాఠశాలలో రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగహన కల్పించారు. సందర్భంగా ఆర్టీఓ రఘుకుమార్‌ మాట్లాడుతూ 18ఏళ్లు దాటిన వారే లైసెన్స్‌ తీసుకున్న తర్వాత వాహనాలు నడపాలని సూచించారు. లైసెన్స్‌ లేకుండా వాహనాలతో రోడ్లపైకి రావొద్దన్నారు. ఎంవీఐ వాసుదేవ్‌ రావు, ఇతర ఆర్టీఏ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్లులు రాక ఇబ్బందులు

రాజాపూర్‌: పాల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని పాడిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాజాపూర్‌, బాలానగర్‌, మిడ్జిల్‌ మండలాల్లోని గ్రామాల పాడిరైతులు హైదరాబాద్‌లో లాలపేటలో విజయ పాల డెయిరీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి తమ సమస్యలు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన సెప్టెంబర్‌, అక్టోబర్‌ బిల్లులు వారం రోజుల్లో పాడిరైతులకు చెల్లిస్తామని ఆడెయిరీ జీఎం మల్లయ్య పాడి రైతులకు తెలిపారు.

బూట్లు పంపిణీ

జడ్చర్ల టౌన్‌: రాజీవ్‌నగర్‌ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పంపిణీ చేస్తున్న బూట్లను కాంగ్రెస్‌ పార్టీ నాయకులు అయ్యన్న, జహంగీర్‌ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదివి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా నాయకుడు రాజ్‌కుమార్‌


మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

మహబూబ్‌నగర్‌ న్యూటౌన్‌: ఆశా కార్యకర్తలకు కనీస వేతనాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్‌ చేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్‌, ఆశా యూనియన్‌నాయకులు సౌజన్య, సునీత, అనురాధ, మంజుల, భూవనేశ్వరి పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్యే పీఏ భరత్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

దేవరకద్ర: ఆశా వర్కర్లకు ఎన్నికల వేళ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రాజ్‌కుమార్‌ డిమాండ్‌ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట శుక్రవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్‌ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మెనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేయాలని అన్నారు. ఆశలతో వెట్టి చాకిరి చేయించడం మానుకోవాలని కోరారు. ధర్నా అనంతరం ఎమ్మెల్యే పీఏకు వినతి పత్రం అందజేశారు. ఆశా యూనియన్‌ అధ్యక్షులు లక్ష్మీ, కార్యదర్శి బాలసరస్వతి, జయలక్ష్మీ, పుష్పలత, మూసాపేట మండలం గౌరి, నీలమ్మ, అడ్డాకుల శశికళ, కళావతి, హైమావతి, ప్రవళిక పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి..

జడ్చర్ల టౌన్‌: ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్‌ చేశారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యే పీఏ భరత్‌, కౌన్సిలర్‌ కుమ్మరిరాజు, అల్వాల్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఆశా వర్కర్స్‌ రాష్ట్రనాయకులు సావిత్రి, అమృత, జిల్లా నాయకురాలు శివలీల, నిర్మల, శ్రీమతమ్మ, సునీత, అరుణ, జ్యోతి, మయూరి, నర్సమ్మ, జంగమ్మ, అనిత, హేమలత, పుష్ప, సుగుణ, పుష్పలత, లక్ష్మి పాల్గొన్నారు.

పీయూ అధ్యాపకుడు సోమేశ్వర్‌కు డాక్టరేట్‌

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: పీయూలోని ఫార్మసీ కళాశాలలో పదేళ్లకు పైగా అధ్యాపకుడిగా పనిచేస్తున్న కోమటి సోమేశ్వర్‌కు బీజు పట్నాయక్‌ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ దక్కింది. ఈయన ప్రొఫెసర్‌ ఎం.ఈ.బానోజీరావు పర్యవేక్షణలో 'ఫార్ములేషన్‌ డెవలప్‌మెంట్‌, ఆప్టిమైజేషన్‌ అండ్‌ క్యారెక్టరిజషన్‌ ఆఫ్‌ గ్యాస్ట్రో-రిటేంటివ్‌ డ్రగ్‌ డెలివరీ సిస్టం ఆఫ్‌ సెలెక్టెడ్‌ డ్రగ్స్‌' అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఈ పీహెచ్‌డీ ప్రదానం చేశారు. కాగా, శుక్రవారం పీయూ లో సోమేశ్వర్‌ను వైస్‌ చాన్స్‌లర్‌ జి.ఎన్‌.శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో ఉన్నత విద్యనభ్యసించిన వారికి దేశ విదేశాల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నూతన టెక్నాలజీని ఉపయోగించి తయారుచేసిన మైక్రో బెలూన్స్‌ ముఖ్యంగా మానసిక సమస్యలు, బీపీ, ఆత్మన్యూనతతో బాధపడే వారికి అందించే డ్రగ్‌లో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, ఆచార్యులు ప్రభాకర్‌రెడ్డి, రవికాంత్‌, ఈశ్వర్‌కుమార్‌, పర్వతాలు, శ్రీధర్‌రెడ్డి, శిలాస్‌, సుదర్శన్‌ రెడ్డి, స్వాతి, పీఆర్‌ఓ డా.రవికుమార్‌ పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

దేవరకద్ర: స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు శుక్రవారం ఘనంగా స్వయంపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. హెచ్‌ఎంగా భవానీ, కలెక్టర్‌గా దీపిక, డిప్యూటీ కలెక్టర్‌గా నవ్య, డీఈఓగా శ్రీవల్లి, ఏఎంఓగా రాణి, ఎంఈఓగా భాను, డిప్యూటీ డీఈఓగా కావేరి, స్పెషలాఫీసర్‌గా నందిని, పాఠశాల చైర్మన్‌గా వైష్ణవి, పలువురు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

మహబూబ్‌నగర్‌ రూరల్‌: ఏనుగొండ శివారు మౌలాలిగుట్టలో 380 సర్వేనంబర్‌లో ఎరుకల కమ్యూనిటీహాల్‌, ఏకలవ్య పాఠశాల కోసం స్థలాన్ని కేటాయించారు. ఈస్థలంలో కమ్యూనిటీహాల్‌ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ ప్రదేశ్‌ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌కోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌ ఏఓ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు కృష్ణ, రాములు, అంజన్న, వెంకటేష్‌, శ్రీనివాస్‌, తిరుపతయ్య ఉన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు


మోతిఘనాపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణలో జేసీ మోహన్‌రావ్‌

రాజాపూర్‌(బాలానగర్‌): పరిశ్రమలతో స్థానికులకు ఉపాధి కల్పించాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని మోతిఘనాపూర్‌ ప్రజలు పేర్కొన్నారు. శుక్రవారం బాలానగర్‌ మండలంలోని మోతిఘనాపూర్‌ గ్రామశివారులో ఉన్న నవదుర్గ బిల్లేట్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ పరిశ్రమ ఎక్స్‌టెన్షన్‌ సందర్భంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులు, ఎన్జీఓలు పాల్గొన్నారు. పరిశ్రమలు నెలకొల్పితే ఉపాధి కల్పించాలని, కాలుష్య నివారణకు గ్రీనరీ పెంచాలని గ్రామస్తులు సూచించారు. గ్రామంలో సీఎస్‌ఆర్‌ నిధులతో గ్రామాభివృద్ధికి పరిశ్రమ యాజమాన్యం పాటుపడాలని స్థానికుడు పురుషోత్తంరెడ్డి అధికారులకు వివరించారు. జాయింట్‌ కలెక్టర్‌ మోహన్‌రావ్‌, పొల్యూషన్‌ కంట్రోల్‌బోర్డ్‌ ఈఈ సురేష్‌, బాలానగర్‌ తహసీల్దార్‌ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గట్టి బందోబస్తు

మోతిఘనాపూర్‌ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో గతంలో లగచర్లలో జరిగినట్లు ఇబ్బందులు తలెత్తకుండా ఎస్పీ జానకితో పాటు డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్‌ సీఐ నాగార్జునగౌడ్‌తో పాటు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

క్యాలెండర్‌ ఆవిష్కరణ

హన్వాడ:ఎమ్మార్సీలో పీఆర్‌టీయూ తెలంగాణ క్యాలెండర్‌ను ఎంఈఓ గోపాల్‌నాయక్‌ శుక్రవారం ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, టీఎస్‌ యూటీఎఫ్‌ కిష్టునాయక్‌, మల్లేష్‌, హెచ్‌ఎంలు ఉన్నారు.

దేవరకద్ర: స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీపీటీఎఫ్‌ నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. పాఠశాల హెచ్‌ఎం నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీచర్లకు క్యాలెండర్‌ను అందజేశారు

అడ్డాకుల: స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బీటీఎఫ్‌ క్యాలెండర్‌ను కాంప్లెక్స్‌ హెచ్‌ఎం జ్యోతి ఆవిష్కరించారు.బాలశంకర్‌, విజయకుమార్‌, భూదేవి, లత, కేదారేశ్వరి ఉన్నారు.

హామీలను నెరవేర్చని ప్రభుత్వం

జడ్చర్ల టౌన్‌: రైతులకు కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేస్తోందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకుడు ఎంబీ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం తహసీల్దార్‌ బ్రహ్మంగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, పెట్టుబడి సాయం రూ.15వేలు వంటి హామీలు నెరవేర్చాలని డిమాండ్‌ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆసంఘం నాయకులు బుక్క నవీన్‌, మురళీకృష్ణ, బాలవర్ధన్‌గౌడ్‌, అమర్‌నాథ్‌, నరేష్‌, మహేష్‌యాదవ్‌, వెంకట్‌ పాల్గొన్నారు.

చార్జీల పెంపుపై ఆందోళన

జడ్చర్ల: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో చార్జీల పెంపుపై శుక్రవారం కొత్త బస్టాండ్‌లో ప్రయాణీకులు ఆందోళన చేశారు. ప్రతి రోజు సాధారణంగా తిరిగే బస్సులకు ఓ బోర్డు తగిలేసి అదనంగా చార్జీలు పెంచడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్‌చేశారు. పోలీసులు బస్టాండ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

నాలా పూడ్చివేత

జడ్చర్ల: ప్రభుత్వాస్పత్రి సమీపంలో ఓభూమి యజమానులు అక్రమంగా నాలాను పూడ్చివేశారు. వందల టిప్పర్ల మట్టిని తీసుకువచ్చి రెండు రోజులుగా నాలాను పూడ్చివేసినట్లు స్థానికులు తెలిపారు. వర్షంనీరు వెంచర్‌లోకి, ఆస్పత్రి వైపు వచ్చే ప్రమాదముందన్నారు.

కొల్లూర్‌లో కలిపితే ఒప్పుకోం

రాజాపూర్‌(బాలానగర్‌): నవాబ్‌పేట మండలం కొల్లూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటుచేసి కొల్లూరులో బాలానగర్‌ మండలంలో ఉడిత్యాల, ఈదమ్మగడతండా, వీరన్నపల్లి,బండపల్లి గ్రామాలను కలిపితే ఒప్పుకోమని ఆయా గ్రామస్తులు పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్‌ ఎదుట ఆందోళన చేపట్టారు. ఆర్‌ఐ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు.

నేటినుంచి లక్ష్మీచెన్నకేశవుడి బ్రహ్మోత్సవాలు


వెలుగోమ్ముల లక్ష్మీచెన్నకేశస్వామి ఆలయం

మిడ్జిల్‌: భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా ప్రసిద్ధి గాంచిన లక్ష్మీచెన్నకేశవుడికి బ్రహ్మోత్సవాలు నేటి(శనివారం) నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ధ్వజారోహణ, అఖండ దీపారాధన, పంచాభిషేకం, గణపతి పూజ, 12వతేదీ ఆదివారం పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమం, 13న సోమవారం స్వామివారికి పంచామృతాభిషేకం, శ్రీ సత్యనారాయణస్వామి రథం, రాత్రికి రథోత్సవం (తేరు), 14న మంగళవారం సాయంత్రం శకటోత్సవం, 15న బుధవారం చక్రతీర్థస్నానం, స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా యువజన దినోత్సవం

జడ్చర్ల టౌన్‌: యువజన దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు పలుపోటీలు నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని ఈనెల 12న యువజన దినోత్సవం నిర్వహించాల్సినప్పటికీ కళాశాలకు సెలవులు ఉన్న కారణంగా ముందుగానే జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా స్వామివివేకానంద చిత్రపటానికి ప్రిన్సిపాల్‌ డా.సుకన్య పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కల్చరల్‌ లిటరరీ కోఆర్డినేటర్‌ పుష్పలత, వైస్‌ ప్రిన్సిపాల్‌ నర్మద, అధ్యాపకులు శ్రీనివాసులు, సూరయ్య, రాజేశ్వరి, ప్రవీణ్‌, నందకిశోర్‌, రుఖియాభాను, నాగరాజు, నాగలక్ష్మి, జగన్‌, ఆదిల్‌, షాహిన్‌ పాల్గొన్నారు.

ఆర్పీలు సక్రమంగా పనిచేయాలి


మాట్లాడుతున్న మెప్మా ఇన్‌చార్జ్‌ పీడీ మహేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: ఆర్పీలు సక్రమంగా పనిచేయాలని మెప్మా ఇన్‌చార్జ్‌ పీడీ డి.మహేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్‌ కార్యాలయం ఆవరణలోని మెప్మా భవనంలో వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొందరు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే గాక రుణబకాయిలను మహిళా సంఘాల నుంచి వసూలు చేస్తున్నా ఆయాబ్యాంకుల్లో జమ చేయడంలేదనే ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. అలాంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెప్మా కార్యక్రమాల్లో మహిళా సంఘాల సభ్యులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. కొత్తగా ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటుచేయాలని అన్నారు. రుణ బకాయిలను క్రమం తప్పకుండా చెల్లించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో సీఓలు వరలక్ష్మి, యాదమ్మ, నిర్మల పాల్గొన్నారు.

పోలేపల్లిలో రక్తదాన శిబిరం

జడ్చర్ల: మండలంలోని పోలేపల్లి గ్రీన్‌ ఇండస్ట్రియల్‌ పార్కులోని ఎన్‌ఎంఐఎంఎస్‌ యూనివర్సిటీ, ఇండియన్‌ రెడ్‌క్రాస్‌ సొసైటీ, నిశ్చయ్‌ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. 126 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రెడ్‌క్రాస్‌ రాష్ట్ర, జిల్లా చైర్మన్లు అజయ్‌ మిశ్రా, నటరాజ్‌, డాక్టర్లు అశ్విని దేశ్‌పాండే, మహేశ్‌కుమార్‌, శ్రీవిద్య పాల్గొన్నారు.

స్థలపరిశీలన

దేవరకద్ర: చిన్నరాజమూర్‌ ఆంజనేయస్వామి దేవాలయం కల్యాణమండపం నిర్మాణం కోసం శుక్రవారం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ కొండ ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఎంపీ అరుణ వ్యక్తిగత సహాయకుడు రవీందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

మహిళా డిగ్రీ-పీజీ కళాశాలలో 'ఫ్రెషర్స్‌ డే'

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్టీయార్‌ మహిళా డిగ్రీ-పీజీ కళాశాలలో జువాలజీ, కెమిస్ట్రీ, తెలుగు మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి శుక్రవారం ఫ్రెషర్స్‌ డే నిర్వహించారు. పీజీ విద్యార్థినులు ఆట పాటలతో అలరించారు. ప్రిన్సిపాల్‌ ప్రొఫెసర్‌ వి.రాజేంద్రప్రసాద్‌ జ్యోతి ప్రజ్వలన చేయగా పీజీ కో-ఆర్డినేటర్‌ డా.ఎం.ప్రవీణ్‌కుమార్‌, అధ్యాపకులు పాల్గొన్నారు.

రంగస్థల నటుడు కన్నుమూత

మహమ్మదాబాద్‌: ప్రముఖ రంగస్థల నటుడు, గేయకవి రచయిత అంజిలయ్యగౌడ్‌(60) శుక్రవారం ఆకస్మిక మృతిచెందారు. మండలంలోని నంచర్లగేట్‌కు చెందిన ఆయన వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు.